# రగిలిన క్షణాలు

డా.సి.భవానీదేవి

# రగిలిన క్షణాలు

(కవితాసంపుటి)

డా॥ సి. భవానీదేవి

హిమబిందు పబ్లికేషన్స్
హైదరాబాదు

2012

# Ragilina Kshanaalu

**A Collection of Poetry**

by

**Dr. C. Bhavani Devi**

First Published October 2012

© Writer

Price : **Rs.150/-**

*Cover Design :* 

*For Copies :*

**Visalandhra Publishing House**

Vignan Bhavan, Bank Street, Hyderabad.
and all its Branches

**Dr. C. Bhavani Devi**

Himabindu Publications
#102, Gaganmahal Apartments,
Domalguda, Hyderabad - 500 029.
Phone : 040-2763 6172

*Typesetting :*

**Balaji Graphics**

Purushottam Apartments,
#106, 1st Floor, Gandhinagar,
Hyderabad - 500 080.
Phone : 040-2760 7125

*Printed at :*

**Navya Printers**

Opp. to Urdu Hall,
Himayatnagar, Hyderabad.
Phone : 040-2322 3672

# నామాట

మూడున్నర దశాబ్దాల కాలం ఎవరి జీవితంలోనైనా చాలా విలువైంది. సాహిత్యం రచయిత స్పందనా ప్రతిబింబం. ఇన్నేళ్ళ సాహితీ ప్రస్థానంలో ఎన్ని ప్రక్రియల్లో రచనలు వేస్తున్నా నా అంతశ్చేతన కవిత్వమని నేనెప్పుడో అన్నాను కూడా.

నా బతుకు దీపం
మౌనంగా వెలుగుతుంది
కవిత్వం
ప్రాణవాయువుతో...

కవిత్వాన్ని సామాజిక సందర్భాలనుంచి వేరుచేసి చూడలేం. సమాజానికి సాహిత్యం ఒక అనుబంధ సూత్రం. ఈ నిరంతర కవితా ప్రయాణంలో పదవ కవితాసంపుటిని తెలుగు కవిత్వాభిమానులకు అందిస్తున్నందుకు ఆనందిస్తున్నాను.

ఈ కవితాసంపుటిని ప్రచురించిన ఆయా పత్రికల సంపాదకులకూ, ప్రచురణకు డి.టి.పి. చేసిచ్చిన శ్రీమతి మాధవికి, ముఖచిత్రకారులు రాంపాగార్కి, ప్రింటర్స్‌వార్కి నా కృతజ్ఞతలు.

భవాని

హైదరాబాద్,
18-10-2012

# విషయసూచిక


1. అమ్మకోటి 1
2. అనివార్యం 3
3. మరపు 5
4. ఇసుక రేణువునే! 7
5. మారిన దశ 9
6. అంతరిస్తున్న ప్రాణి 10
7. గమనం 11
8. ఊడలు 13
9. అలల కాళ్ళతో నడుస్తూ... 14
10. ప్రేమదేశంలో.. 16
11. రెడ్ రిబ్బన్ 17
12. పిడికిలి 19
13. చూపు 20
14. మూలకర్ర 21
15. ఒక సూర్యోదయం కోసం 23
16. మరోకుట్టు 24
17. ఆర్ద్రలయ 26
18. అక్షరం పడుకుంటుందా! 28
19. కన్నీటి ద్వీపవాసం 30
20. కొత్త డ్రెస్ 32
21. రిమోట్ కంట్రోల్ 33
22. తల్లిపేగు... 34
23. స్నేహితుడా! 37
24. జలశిల 39
25. చావొద్దు తమ్ముడూ! 40

26. వేగుచుక్క 41
27. నేను – నా నీడ 42
28. వలలో చేపలు 43
29. ప్రేమ 44
30. ఛాయాచిత్రం 46
31. గాలిగాంధర్వం 49
32. రెప్పచాటు దృశ్యాలు 51
33. విజ్ఞాపనాపత్రం 53
34. ఎరేజర్ 54
35. అక్షరరుణం 55
36. వేకువపువ్వు 57
37. మరో గంగావతరణం 59
38. చీకటి సముద్రం 60
39. పునర్జన్మ 61
40. ఒంటరి విజయం 62
41. చిరుజీవులు 63
42. అద్దాలగది 64
43. సూర్యాభిసారి 66
44. వేళ్లులేని చెట్టు 69
45. రెండు రెక్కలతో... 70
46. రగిలిన క్షణాలు 71
47. పాట 72
48. మళ్లీ ఒక దీపం 73
49. నిశ్చల చిత్రం 76
50. మరో పంచాంగం 77
51. నన్ను తెలుసుకుంటావా! 79

52. తొలిపువ్వు 81
53. అమ్మభాష 83
54. కలం నాలుక 84
55. నాతో సముద్రం 85
56. అభావం 86
57. ప్రతీక 87
58. గమ్యం 88
59. చైతన్యప్రసారం 89
60. కొత్త దేవుడు 92
61. ముసుగమ్మాయి 93
62. రక్షణరేఖ 94
63. నా యిష్టం 95
64. పాపాయి సమాధి దగ్గర 96
65. స్నేహవృక్షాలు 98
66. దీర్ఘకాయుడు 100
67. ఆమె 102
68. లేత బంగారుచిత్రం 104
69. వందేమాతరం 106
70. భయారణ్యం 109
71. శూన్యాన్ని మోస్తూ... 111
72. కవిసమ్మేళనం 112
73. అక్షరకావ్యం 113
74. నివురు-నిప్పు 114
75. నేనంటే 115
76. మనసు భాష 116
77. వెదుకులాట 117
78. “హెల్” టవర్ 118

# అమ్మకోటి

అమ్మా!
ఎప్పుడో నీ ఒళ్ళో కూర్చున్నట్లు
ఎక్కడో నీ ఉయ్యాల జంపాల ఊగినట్లు
జ్ఞాపకాల నీడల్లోంచి నీ గాజుల సవ్వడి
సుతిమెత్తని పువ్వుల్లా విప్పారుతుంటుంది

నన్నే చెత్తకుండీలో పడేశావ్
ఏ రైలు పట్టాల మీదికి తోసేశావ్
నా జీవితాక్షరాల్ని చిందరవందర చేశావ్
నా పసితనం పారేసుకున్న బొమ్మవైనావ్
ఎక్కడున్నావమ్మా!
పిల్చినా పలకవు
ఆకలేస్తే గోరుముద్దల్లేవు
మార్కులు చూసి ముద్దులు పెట్టవు
పీడకలలొస్తే పక్కనలేవు
జీవితం మోయలేని
అనుభవాల అరణ్యంలో
నీ పైట చెంగుకోసం
ప్రపంచమంతా వెదుక్కుంటున్నాను.

నువ్వు చిల్లర పోగేసిన డబ్బా
నా మెళ్ళో కట్టిన తావీదు
నీ పాత పాస్‌పోర్టు సైజు ఫోటో
అన్నింటినీ మించి
అచ్చం నీలాంటి నేను!

నన్నెవరు మెచ్చుకున్నా
ముందుగా నీకే చెప్పాలనిపిస్తుంది.
కష్ట సుఖాలన్నీ కలబోసి రాసే 'అమ్మకోటి'లో
నిత్యం నీ కోసమే కన్నీటి అన్వేషణ!
నన్నెందుకు అనాధని చేశావనే
అంతుదొరకని ప్రశ్నా నిరీక్షణ!...
అమ్మ ఉన్న అదృష్టవంతుల్లారా!
అమ్మని బాధ పెట్టకండి
బరువనిపిస్తే
నా కిచ్చేయండి... ప్లీజ్!

***- నవ్య, 28.07.2010***

# అనివార్యం

విషాదం కక్కిన కటిక చీకట్లో
భూమ్యాకాశాల తీరాల్ని కలుపుతూ
ధారలు ధారలుగా నీటినదులు

ఎప్పుడో చిన్నప్పుడు తగిలిన గాయం
ఇంకా పచ్చిగా నలుపుతోంది
కాలం మలాం మళ్ళీ మళ్ళీ పూసుకుంటున్నా
కన్నీళ్ళుగా కనిపించేవి ఆ గాయం నిట్టూర్పులే!

అడుగడుగునా ఈ అనివార్య సమరంలో
నాకు నన్నే మిగలనీయని
అమానవీయ అస్పష్ట శరాఘాతాలకు
అగ్నిభాషను లేపనంగా అద్దుతున్నాను.

అంతర్ముఖమై పరిక్రమిస్తున్న ఆవేశ చక్రం
నిత్యమథనమైన నీలినీడల జ్వలనం
ఎప్పుడో బాల్యంలో
అమాయకంగా జారవిడుచుకున్న నెమలీక
కలల విహంగంపై తేలి వచ్చినప్పుడు
గుర్తురాని అమ్మ చేతి స్పర్శకోసం
సముద్రమంత ఎడబాటు దాహం
అప్పుడనగా ముక్కలైన అద్దాన్ని
ఎన్నిసార్లని అతికించుకోను!?
ఇక నాకు అద్దం అంటే
బద్దలైన అసంఖ్యాక బింబాలే!

అస్తమిస్తున్న సూర్యుడెప్పుడూ
కాలం వాలుకు కొట్టుకుపోడు
సంధ్యారుణ ఆర్ద్రాంకురాల్ని
మట్టిమనసుల్లో చల్లి మౌనస్ఫూర్తినిస్తాడు

అనుభవాల పరంపర ఆలంబనగా
ఆకాంక్ష శిఖరాలకు సాగే ప్రయాణంలో
నవ్య సంకల్పాల మూల్యాంకనాలతో
కాలం మలుపుల్ని దాటుకుంటూ
అనివార్య వైరుధ్యాలతోనే నా నిరంతర పయనం

బిగించిన పిడికిళ్ళతో
ఆకాశంలోకి ఎక్కుపెట్టిన నా శిరస్సును
పాదాక్రాంతం చేసుకోవాలని కాలం పట్టుదల
నేను మాత్రం...
గమ్యం దాచిన కరచాలనం కోసం
ఉద్విగ్న మానసంతో ఉరకలేస్తున్నాను
ఎక్కవలసిన మెట్లు
నా పాదముద్రలకోసం పలవరిస్తుంటే
వినూత్న ప్రకరణాల వేకువని రచిస్తున్నాను

నిలువునా ముంచేస్తున్న
ఎడతెరపిలేని ఈ వర్షాన్ని
ఆపగలిగితే బావుండు
ఎంత అదిమిపెడ్తున్నా ఆగని వర్షం
ఇప్పుడింక నిర్విరామంగా...
నాలోపలే... లోలోపలే...

*- వార్త, 23.11.2009*

# మరపు

నేనెవర్ని?
ఇది వేదాంతి అంటున్న మాట కాదు.
తనని గుర్తు చేసుకోటానికి
అల్లల్లాడే పండుటాకుది
చిగురుగా పుట్టినప్పుడు
ఆ లేత మెదడు
వట్టి తెల్లకాయితమే!
ఉంగా పాటలనించి
పడి లేచిన పాదాల ప్రయాణంలో
బాల్యం పలక మీద రాసినవన్నీ
వంక టింకర అక్షరాలే!

గురువు చిటికెన వేలందుకున్న
వేల గ్రంథాల భాండాగారానికి
తాళం చెవి పోయిందా..?
న్యాయ సలహాలు గణాంక దస్త్రాలు
ఏ చీకటి లోయలోకి జారిపోయినై?
ఆ మనసు పుటల్లో
ఎన్నెన్నో ఫోన్ నెంబర్లు.. ఫైళ్ళ వివరాలుండేవి
ఆ పెదవుల మమకారం
కమ్మని తెలుగు పద్యాలు విన్పించేది

ఎక్కడో.. ఈ కుండకి చిల్లు పడింది
నిన్న వచ్చిన కరెంటు బిల్లు
మొన్న దాచిన పాస్‌బుక్
కన్న కూతుర్ని కూడా
అపరిచితంగా చూసే
విధ్వంసక విషాదం!
బతుకు పుస్తకంపై
కాలం ధూళిమేఘం

గోరుముద్దలు పెట్టిన అమ్మలాలన
అందీ అందని ఛాయాచిత్రం..
చెరువులో మునకేసిన చిన్నారి స్నేహితుడు
కన్నీటి చుక్కంత జ్ఞాపకం
ఏవేవో గుర్తొస్తున్నాయి
కానీ.. జీవన సూత్రమే
ఎక్కడో తెగినట్టుంది
చెరిగిపోతున్న చైతన్యలిపిని
భద్రపరిచే పెన్‌డ్రైవ్ లేనప్పుడు
చివరికి మిగిలేది
ఒక అస్పష్ట అయోమయం!

ఇంతదూరం నడిచిన కాలిగుర్తులన్నీ
మరపు మడతల్లోకి ఇంకిపోతే
ఆనవాలు పట్టలేని వృద్ధ శిశువు
మళ్ళీ అదే తెల్ల కాయితం!
కానీ... మనకు మాత్రం
దానిపై కన్పించే రాతలెన్నో!

*- నవ్య, 05.05.2010*

# ఇసుక రేణువునే!

ఇన్నాళ్ళూ
నేనూ ఈ సముద్రంలో భాగమనుకున్నాను
నా ఊహ తెల్సినప్పటి నుంచి
సూర్యకిరణాల స్పర్శతో
వెండిలా మెరిసే తరంగాలతో ఆడుకున్నాను.
ఆకాశం అందించే మబ్బులతో మాట్లాడుతూ
ప్రపంచ జ్ఞానాన్ని పలకరించాను

ఆటుపోట్లకు గురవుతూ కూడా
మొక్కవోని విశ్వాసంతో సాగిపోయే
పడవల పాదాలు తాకి పాఠాలు నేర్చుకున్నాను
తుఫానులెన్ని ఎత్తి వచ్చినా
తల్లి ఒడిలోనే నిశ్చింతగా తలదాచుకున్నాను
జలదేశపు ప్రజలకోసం
సరికొత్త స్వర్గాలను ఆవిష్కరించాను
పుట్టిల్లనుకున్న సముద్రంలోనే
నా కన్నీళ్ళనూ కలబోసుకున్నాను

అకస్మాత్తుగా
నన్నెవరో తీరం వైపు విసిరేశారు
ఇప్పుడీ అలలు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ragilina+Kshanaalu**

* * *